# 'నీట్'లో మెరిశారు

## సత్తా చాటిన ప్రైవేటు కళాశాలల విద్యార్థులు

ఖమ్మం అర్బన్, జూన్ 14: వైద్య విద్యలో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో గత నెలలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్టు (నీట్) ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శనివారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో ఖమ్మం జిల్లా విద్యా కుసుమాలు విరబూశాయి. కష్టపడితే ఫలితం రాక తప్పదని జిల్లాలోని పలు ప్రైవేటు కళాశాలల విద్యార్థులు నిరూపించారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులతో రాణించారు. జిల్లా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేశారు.

### 'న్యూవిజన్'కు జాతీయస్థాయి ర్యాంకులు..


ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో న్యూవిజన్ చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు జాతీయస్థాయి ఉత్తమ ర్యాంకులతో రాణించినట్లు ఖమ్మం న్యూవిజన్ జూనియర్ కళాశాల చైర్మన్ చుంచు గోపాలకృష్ణ ప్రసాద్ తెలిపారు. తమ విద్యార్థుల్లో సంహిత-951, సాయిచరణ్‌సింగ్-1114, గోపీచంద్-1187, ఆకాంక్ష-1197, వైష్ణవి-1535, సాయిశ్రుతి-2571, దివ్య-2991, చైతన్యసాయి-3058, అక్షిత-4281, శీతల్-5553, వివేక్-5672, యశ్వంత్-5743వ ర్యాంకులతో జిల్లా టాపర్లుగా నిలిచినట్లు వివరించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాలేజీ డైరెక్టర్ సీహెచ్ గోపీచంద్, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తిక్, ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు అభినందించారు.

### 'శ్రీచైతన్య' విజయకేతనం..


ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో శ్రీచైతన్య డైరెక్టర్ శ్రీవిద్య

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని, అత్యధిక మెడికల్ సీట్లు సాధించబోతున్నారని ఖమ్మం శ్రీచైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. తమ విద్యార్థుల్లో దుర్గా-267, మనోహర్-541, చందన-1229, రోహిత-2801, భూమిక-3104, శ్రీనిధిజ్యోతిర్మయి-3255, శ్రీలేఖ-3658, స్వరాజ్‌పాల్-4175, లిఖిత-4445, ప్రియాంక-4481, రిషిత-5898, హేమశ్రీ-6011, విషి-6293వ ర్యాంకులతో సత్తా చాటినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ సాయిగీతిక, డీజీఎం చేతన్‌మాథుర్, డీన్ వర్మ, కృష్ణ, ఏజీఎంలు బ్రహ్మం, ప్రకాష్, గోపాలకృష్ణ అభినందించారు.

### 'రెజొనెన్స్' ప్రభంజనం..


ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో రెజొనెన్స్ డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఖమ్మం రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు తెలిపారు. తమ విద్యార్థుల్లో వైఎస్‌రెడ్డి-460, మాల్యాద్రి-444, లావణ్య-442, బీణా-407, అజయ్‌కుమార్-372, హరికృష్ణ-330, లావణ్య-325, సిరిచందన-300 మార్కులు సాధించినట్లు వివరించారు. పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, బోధనానుభవం కలిగిన నిర్వాహకులే ఈ విజయానికి కారణమని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను డైరెక్టర్లతోపాటు ప్రిన్సిపాళ్లు సతీష్, భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

### 'కృష్ణవేణి' జయకేతనం..



ప్రతిభ కనబర్చిన కృష్ణవేణి కళాశాల విద్యార్థినులు

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు జయకేతనం ఎగురవేసినట్లు ఖమ్మం కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. తమ విద్యార్థుల్లో రాగ్ని-556, నందిని-505, కావ్య-479, గీతికాశ్రీ-479, అశ్విన్-467, అనిల్‌కుమార్-456, చార్మీ-449, గీతాశ్రీ-447, హారిణి-441, మాధవన్-434, షేబరాణి-430, దివ్యశ్రీ-424, దుర్గ మహేశ్-423, దేవంశీష్-421, మోహిత్‌కుమార్-420, రాకేశ్-418, నిస్సిఅమూల్య-418, వినీత-414, హాసిని-413, నవ్య-408 మార్కులు సాధించి ప్రతిభ చూపినట్లు వివరించారు. మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకడమిక్ ఇన్‌చార్జి ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ అధ్యాపకులు అభినందించారు.

### 'హార్వెస్ట్'కు ఉన్నత శ్రేణి ఫలితాలు..



ప్రతిభ కనబర్చిన 'హార్వెస్ట్' విద్యార్థులు

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు ఉన్నత శ్రేణి ఫలితాలు సాధించారని ఖమ్మం హార్వెస్ట్ జూనియర్ విద్యాసంస్థల అధినేత పోపూరి రవిమారుత్ తెలిపారు. తమ విద్యార్థుల్లో నయమాంజలి 564 మార్కులతో 3321వ ర్యాంకు, రాణి ఉమా అలేఖ్య 544 మార్కులతో 6586వ ర్యాంకు, భార్గవి 449 మార్కులతో 1181 వ ర్యాంకు, శ్రీమయి 356 మార్కులతో 6727వ ర్యాంకు, అన్షియముస్కాన్ 487 మార్కులతో 8420వ ర్యాంకు, సరోజ్‌రాజ్‌పురోహిత్ 472 మార్కులతో 30997 ర్యాంక్ సాధించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి , అధ్యాపకులు అభినందించారు.

### 'ఎస్ఆర్' విజయభేరి..



ప్రతిభ కనబర్చిన ఎస్ఆర్ విద్యార్థులతో ఆధ్యాపకులు

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు విజయభేరి మోగించారని ఖమ్మంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల చైర్మన్ వరదరెడ్డి తెలిపారు. తమ విద్యార్థుల్లో ప్రియాంక-100, సంతోష్-1392, ఆకాష్-1946, ఉమేష్‌చంద్ర-2438, గాంధీ-4233 ర్యాంకులు సాధించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విదాయర్థులను కళాశాల డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సీఈవో సురేందర్‌రెడ్డి, డీజీఎం గోవర్ధన్‌రెడ్డి, చీఫ్ జోనల్ ఆఫీసర్ సదన్‌రావు, జోనల్ ఇన్‌చార్జి విజయభాస్కర్‌రెడ్డి, డీన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు అశోక్, శ్రీనివాస్, సుధాకర్, బ్రహ్మం, అధ్యాపకులు అభినందించారు.

### 'డాక్టర్స్ అకాడమీ'కి 307వ ర్యాంక్..



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో డాక్టర్స్ మెడికల్ అకాడమీ డైరెక్టర్స్ సతీష్, భరణి

నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్ తెలిపారు. రాజధాని మినహా రాష్ట్రంలో 626 మార్కులను తమ విద్యార్థిని టీ.వెన్నెల సాధించినట్లు చెప్పారు. తమ విద్యార్థుల్లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 307వ ర్యాంకు, తెలంగాణ 11వ ఓపెన్ ర్యాంక్‌ను సాధించడం ఖమ్మానికే గర్వకారణమన్నారు. తమ విద్యార్థుల్లో రిషికశర్మ-588, ప్రియాంక-521, అతియా తరణమ్-509, వర్ష-505, మోక్షితశరణ్య-496, సమీపమధార్-496, రెనుశ్రీ-489, యశ్వంత్-482, అయేషాసమీర-481, క్షేత్ర-474, వెన్నెల రెడ్డి-467, విక్షిత-463, అనుష-461, నసీమ్-467, వైష్ణవి-451, సునైనా-450, విఘ్నేశ్‌రెడ్డి-444, అక్షయ, ఇందు-443, లోహిత-440, ఆరుష్‌నందన్-439 మార్కులు సాధించినట్లు వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను డైరెక్టర్లు అభినందించారు.

### రక్తదానం ఒక పుణ్యకార్యం : డీఎంహెచ్‌వో

ఖమ్మం సిటీ, జూన్ 14: రక్తదానం ఒక పుణ్యాకార్యం అని, మరొకరికి జీవితాన్ని ప్రసాదించే వరం లాంటిదని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ కళావతిబాయి అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జోయాలుక్కాస్ ఖమ్మం బ్రాంచికి చెందిన వారు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రక్తదానం చేయడం కారణంగా రోడ్డు ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవాలు, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు ప్రాణదాతలు కావచ్చన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం ప్రతి ఆరోగ్యవంతుడు విరివిగా రక్తదానం చేసి సమాజానికి సేవ చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

### బీఆర్ఎస్ బీమా చెక్కు అందజేత

వైరాటౌన్, జూన్ 14: ఇటీవల వైరా శాంతినగర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎక్కిరాల వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు మృతి చెందారు. వెంకటేశ్వర్లుకు బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం కలిగి ఉండడంతో రూ.2లక్షలు ఇన్సూరెన్స్ చెక్కును మంజూరు చేసింది. శనివారం ఆ చెక్కును ఖమ్మంలో స్వర్గీయ వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ నివాసంలో మదన్‌లాల్ సతీమణి బానోతు మంజుల బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

### హార్మోనియం కళాకారుడు జయరాజుకి నివాళి

వైరాటౌన్, జూన్14: వైరా మండలం కొప్టాల గ్రామానికి చెందిన హార్మోనియం కళాకారుడు బొక్కా జయరాజు(82) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. శనివారం కొప్టాల గ్రామంలో జరిగిన జయరాజు దశదిన కార్యక్రమంలో పలువురు జయరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

### కేటీఆర్‌పై రేవంత్‌వి కక్ష సాధింపు చర్యలు

తిరుమలాయపాలెం, జూన్ 14: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కక్ష సాధింపుకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న శనివారం ప్రకటనలో తెలిపారు. కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు దుర్మార్గ రాజకీయ వర్యావసనమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ప్రశ్నించినందుకే ఆయనపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.

### 56వ సారి ఆర్మీ రవి రక్తదానం

తిరుమలాయపాలెం, జూన్ 14: బీఆర్ఎస్ మండల నాయకుడు బానోత్ (ఆర్మీ) రవి 56వ మార్లు రక్తదానం చేశారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని తన పుట్టిన రోజు సందర్భంగా ఆర్మీ రవి ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో తలసేమియ వ్యాధితో చికిత్సపొందుతున్న మండలంలోని బచ్చోడుతండాకు చెందిన దారావత్ వెంకన్న కుమార్తె దీపికకు రక్తదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.

### మతిస్థిమితం లేని వ్యక్తుల అప్పగింత

పెనుబల్లి, జూన్ 14: మండల పరిధిలోని వీ.ఎం.బంజర సెంటర్‌లో మితిస్థిమితం లేని ఇద్దరు యువకులను శ్రీరాజసాయిమందిరం వారి ఆధ్వర్యంలో శనివారం అన్నం ఫౌండేషన్‌కు అప్పగించారు. వారి బంధువులు ఎవరైనా ఉంటే వారి వద్దకు చేరుస్తామని అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు.

### రేపు మిర్చి కొనుగోళ్లు ప్రారంభం

మధిర, జూన్ 14: మధిర మార్కెట్ యార్డునందు మిర్చి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు. శనివారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్చి కొనుగోళ్లు ప్రారంభమవతున్న నేపథ్యంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### వెంకటేశ్వర్లు మృతికి సంతాపం

ఖమ్మం రూరల్, జూన్ 14: మండలంలోని తల్లంపాడు గ్రామానికి చెందిన బొడ్లపాటి వెంకటేశ్వరవు మృతిపట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల ఆనారోగ్య కారణంగా మరణించిన వెంకటేశ్వరరావు మృతి వార్త తెలుసుకున్న మంత్రి శనివారం స్వయంగా తల్లంపాడులోని మృతుడి ఇంటికి వెళ్లి వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

### లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు

ఖమ్మం సిటీ, జూన్ 14: లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌లో భాగంగా శనివారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు ఉచితంగా చీరెలు, దుప్పట్లు, దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు అందజేశారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలు పొందిందన్నారు. లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మున్నేరు వరదల సమయంలో బాధితులకు అండగా నిలిచామన్నారు. అనంతరం ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పేదలకు అన్నదానం చేశారు.

### హామీల అమలులో ప్రజల్లో నిరాశ

మధిర, జూన్ 14: రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై నిరాశగా ఉన్నారని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. మధిరలోని రిక్రియేషన్ క్లబ్‌లో శనివారం జరిగిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను విస్మరించి పాలన సాగిస్తుందని విమర్శించారు.

### వైరా ఎస్సైని కలిసిన హ్యూమన్ రైట్స్ సొసైటీ బృందం

వైరాటౌన్, జూన్ 14: వైరా ఎస్సై రామారావును హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకుడు ఆదూరి ఆనందం ఈ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని, మానవ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని ఎస్సై రామారావుకి వివరించారు. నంతరం ఎస్సై రామారావుని హ్యూమన్ రైట్స్ సభ్యులు శాలువాతో సత్కరించారు.

### ఆర్టీసీ బస్సు, లారీ ఢీ.. : ప్రయాణికులకు గాయాలు

కారేపల్లి(కామేపల్లి),జూన్ 14: కామేపల్లి మండల పరిధిలోని తాళ్లగూడెం సమీపంలో శనివారం ఉదయం ఆర్టీసీ బస్సు లారీ ఢీకొని ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు.. ఖమ్మం ఇల్లెందు ప్రధాన రహదారిపై ఇల్లెందు నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, ఖమ్మం నుంచి ఇల్లెందు వైపు యాష్ లోడుతో వెళ్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తూ ముందు కూర్చున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

### మధిర కోర్టులో జాతీయ లోక్‌అదాలత్

మధిర, జూన్ 14: మధిర కోర్టులో సీనియర్ సివిల్ జడ్జీ, న్యాయ సేవా అధికారి సంస్థ చైర్‌పర్సన్ ఎన్.ప్రశాంతి ఆధ్వర్యంలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. మధిర ప్రధాన జూనియర్ సివిల్ జడ్జీ పరిధిలో 289 కేసులు పరిష్కారం కాగా రూ.1,39,900 జరిమాన విధించారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జీ పరిధిలో 240 కేసులు పరిష్కారం కాగా రూ.3,86,800 జరిమాన విధించారు.

### కష్టాల నుంచి విముక్తి కలిగించేది మార్క్సిజమే

తల్లాడ, జూన్ 14: కష్టాల నుంచి విముక్తి కలిగించేది మార్క్సిజం మాత్రమే అని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మండల పరిధిలోని కుర్నవల్లిలో సత్తుపల్లి డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు. నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కార్మిక వర్గ దృక్పథంలో సీపీఎం పనిచేస్తుందని, ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా పునాదిని పెంచుకోవాలన్నారు.

### మదర్‌థెరిస్సా ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్

సత్తుపల్లిటౌన్, జూన్ 14: స్థానిక మదర్‌థెరిస్సా ఫార్మసీ కళాశాలలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో శనివారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో కళాశాల నుంచి 35 మంది ఫార్మసీ విద్యార్థులు ఎంపిక కాగా వీరికి నెలకు రూ.20 వేల వేతనం కంపెనీ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయవరపు కుమార్‌రాజా, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి ప్రవీణ్‌కుమార్, క్లాస్ ఇన్‌చార్జి గంటా మానస, అధ్యాపకబృందం అభినందించారు.

### సీఏఫీఎఫ్ అసిస్టెంట్ కమాండ్‌గా ఎంపిక

కారేపల్లి, జూన్ 14: మండల పరిధిలోని మేకల తండాకు చెందిన గిరిజన బంజారాకు చెందిన బానోత్ రామ్మూర్తి కుమారుడు లక్ష్మీ వరప్రసాద్ సెంట్రల్ డీఎస్పీ పోస్ట్‌కు ఎంపికయ్యారు. సీఏపీఎఫ్ ఎగ్జామ్‌లో 256 వ ర్యాంక్ సాధించి సీఐఎస్ఎఫ్ సెంట్రల్ డీఎస్పీగా సెలెక్ట్ అయ్యారు. మండల వాసులు లక్ష్మీ వరప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

### కారుమంచి ఏసు మృతికి నివాళి

కొణిజర్ల, జూన్ 14: మండలంలోని సింగరేణిపాలెం గ్రామానికి చెందిన కారుమంచి ఏసు (48) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృత్యువాతపడ్డాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

### ఖమ్మం ఫార్మసీ విద్యార్థినికి గోల్డ్ మెడల్

ఖమ్మం అర్బన్, జూన్ 14: ఖమ్మం నగరంలోని ఖమ్మం కాలేజీ ఆఫ్ ఫార్మసీకి చెందిన విద్యార్థిని డి.సాయిదీపిక కాకతీయ యూనివర్సిటీ బీ ఫార్మసీ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్ సాధించినట్లు కరస్పాండెంట్ పోట్ల ఏసయ్యాచౌదరి తెలిపారు. జూలై 7న జరిగే కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గోల్డ్‌మెడల్ అందుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సాంబశివరావు, హెచ్‌ఓడీ చంద్రశేఖర్, అధ్యాపకులు అభినందించారు.

### రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

పెనుబల్లి, జూన్ 14: ఈ నెల 21, 22 తేదీల్లో నిజామాబాద్‌లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. టీయూసీఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ మాట్లాడుతూ.. కార్మికవర్గం మరింత ఐక్యంగా పోరాడాల్సి ఉందన్నారు. మహాసభల విజయవంతానికి కార్మికవర్గం కృషి చేయాలని కోరారు.

### రామాలయంలోకి దూసుకెళ్లిన లారీ

పెనుబల్లి, జూన్ 14: మండల పరిధిలోని లంకపల్లి వద్ద శనివారం లారీ బీభత్సం సృష్టించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వేగంగా వచ్చిన లారీ అదుపు తప్పి లంకపల్లి వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న రామాలయంలోకి దూసుకెళ్లింది. దీంతో రామాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను స్థానికుల సహకారంతో పోలీసులు బయటకు తీసి సత్తుపల్లి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో రామాలయంలో ఓ యాచకుడు నిద్రిస్తున్నాడు. యాచకుడికి ఎలాంటి గాయాలు కాకుండా బయటపడ్డాడు.

### విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలి

**రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి**


మాట్లాడుతున్న అన్వేశ్‌రెడ్డి

రఘునాథపాలెం, జూన్ 14: రైతులకు మేలుచేసే కోణంలో విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కలెక్టర్ సమావేశ మందిరంలో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ పీ శ్రీనివాసరెడ్డితో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు, రైతు సంఘాల ప్రతినిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. నకిలీ విత్తనాల కారణంగా రైతులు అనేక నష్టాల పాలవుతున్నారని, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కలిసి రాష్ట్ర పరిధిలో చట్ట ప్రకారం రైతులను ఆదుకునేందుకు విత్తన చట్టం ముస్తాయిదా బిల్లు తయారు చేసిందన్నారు. చట్టంపై రైతుల అభిప్రాయాలను తెలుసుకొని, ఎటువంటి అంశాలు చేరిస్తే రైతులకు మేలు జరుగుతుందో తెలుసుకునేందుకు ప్రతి ఉమ్మడి జిల్లా పరిధిలో సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పలువురు రైతు సంఘాల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేశారు.

### మళ్లీ సైలోబంకర్ బాధితుల నిరసన


ఆందోళనకారులకు సర్ది చెబుతున్న పోలీసులు

సత్తుపల్లిటౌన్, జూన్ 14: మండలంలోని కిష్టారం గ్రామం అంబేద్కర నగర్‌కాలనీకి అతీ సమీపంలో నిర్మించిన సైలోబంకర్‌ను తమ ప్రాంతం నుంచి తొలగించాలని కాలనీవాసులు 33 రోజులు నిరవధిక దీక్షలు చేపట్టిన విషయం విధితమే. సమస్య పరిష్కారినికి అధికారులు నాడు హామీ ఇచ్చారు. నాలుగు నెలలు గడుస్తున్నా కార్యచరణలో పురోగతి లేకపోవడంతో విసుగు చెందిన అంబేద్కర్‌నగర్ కాలనీవాసులు శనివారం పోరుబాట పట్టారు. శైలోబంకర్ ముట్టడికి ప్రయత్నించిన ఆందోళనకారులను సత్తుపల్లి సీఐ కిరణ్ అడ్డుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు అంబేద్కర్‌నగర్‌కాలనీలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని, మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

### విశ్వనాథపల్లిలో అవగాహన సదస్సు

కారేపల్లి, జూన్ 14: మండలంలోని విశ్వనాథపల్లి వైఆర్జీ కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో హెచ్‌ఐవీపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి వైద్యాధికారి సురేష్, వైఆర్జీ కేర్ లింక్ వర్కర్ స్కీం డీఆర్పీ శివయ్య, ఆదెర్ల శంకర్ మాట్లాడుతూ.. హెచ్ఐవి నాలుగు రకాలుగా వస్తుందని, దానిని నివారించే విధివిధానాలు వివరించారు. అనంతరం హెచ్ఐవి, టీబీ పరీక్షలు చేశారు.

**WANTED DRIVERS & OPERATORS**

**VK, OCP కొత్తగూడెం ఏరియాలో టిప్పర్లు, డోజర్లు, ఎక్స్‌కావేటర్లు, గ్రేడర్లు నడుపుటకు అనుభవంగల డ్రైవర్లు మరియు ఆపరేటర్లు కావలెను.**

దరఖాస్తు చేయువారు మీ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికేట్స్, వ్యాలిడ్ లైసెన్స్, ఆధార్ కార్డు మరియు SCCL నుండి పొంది ఉన్నచో VTC, IME ధ్రువీకరణ పత్రములు మీ బయోడేటాకు జత చేసి ఈ క్రింది అడ్రస్‌కు **14-06-2025 నుండి 24-06-2025 లోపు** పంపగలరు:

అడ్రస్: ఇం.నెం. 9/2/16, 1వ అంతస్తు, SBI మినీ బ్యాంక్ ప్రక్కన, రామాలయం దగ్గర, బాబు క్యాంప్ మెయిన్ రోడ్, చుంచుపల్లి (మండలం), కొత్తగూడెం-507 101. కంపెనీ మేనేజ్‌మెంట్: SCPL

మన రాష్ట్రం మన పత్రిక
**నమస్తే తెలంగాణ**

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లైంటు అయిన శ్రీ బోడ కృష్ణయ్య, తండ్రి. లేటు రాములు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండలము పెంట్లం గ్రామ కాపురస్తుడు అనువారు ది. 29-06-2018న ఈ దిగువ తెల్పబడిన షెడ్యూలు దాఖల ఆస్తిని జొన్నలగడ్డ శ్రీనివాసరెడ్డి అను వారి నుండి దోసపాటి సునీత, చిట్లూరి పద్మ శైలజ మరియు కంభంపాటి లత అను వారు అగ్రిమెంట్ ఆఫ్ Sale cum GPA నెంబరు 198/2009 ద్వారా హక్కు పొందబడి అట్టి వారి నుండి విక్రయ దస్తావేజు నెంబరు 2281/2018 SRO, సత్తుపల్లి ద్వారా నా క్లైయింట్ క్రయము పొందియున్నారు. సదరు జొన్నలగడ్డ శ్రీనివాసరెడ్డి అను వారి తల్లిగారు అయిన జొన్నలగడ్డ లింగమ్మ అను వారు సదరు ఆస్తిని ది.14-04-1980న కొల్లి రాఘవయ్య మరియు కొల్లి నారాయణ అను వారి నుండి క్రయ దస్తావేజు నెంబరు 124/80 అను దస్తావేజు ద్వారా క్రయము పొంది యున్నారు. సదరు జొన్నలగడ్డ లింగమ్మ అను వారు మరణించిన పిదప వారి ఏకైక వారసుడు అయిన జొన్నలగడ్డ శ్రీనివాసరెడ్డి అను వారు సదరు ఆస్తిని దోసపాటి సునీత, చిట్లూరి పద్మ శైలజ మరియు కంభంపాటి లత అను వారికి అగ్రిమెంట్ ఆఫ్ Sale cum GPA నెంబరు 198/2009 ద్వారా విక్రయ పరచినారు. దిగువ తెల్పబడిన అట్టి ఆస్తిపై జొన్నలగడ్డ శ్రీనివాసరెడ్డి అను వారు జొన్నలగడ్డ లింగమ్మ గారికి ఏకైక వారసుడుగా సదరు ఆస్తిని పైన తెల్పిన దస్తావేజు నెంబరు 198/2009 ద్వారా విక్రయ పరచినందున అట్టి ఆస్తి పై ఎవరికి అయిన ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల ఈ నోటీసు ఇచ్చిన వారము రోజుల లోపున వ్రాత పూర్వకముగ నాకు గాని నా క్లైయింటుకు గాని తెలియ పరచగలరు. పైన తెల్పిన విదముగా ఈ నోటీసు ఇచ్చిన వారము రోజుల లోపున ఎటువంటి అభ్యంతరములు రాని ఎడల దిగువ తెలుపబడిన ఆస్తికి సదరు జొన్నలగడ్డ శ్రీనివాసరెడ్డి అను వారికి మాత్రమే సర్వహక్కులు ఉండబడినవని భావించవలసి వస్తుంది.

**షెడ్యులు :** ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలము, అయ్యగారిపేట గ్రామమునకు సంబంధించిన సర్వే నెం. 110/ఈ/3 మరియు 110/ఈ/1 దాఖల 484 చ.గ. మరియు అందు నిర్మించి యున్న RCC బిల్డింగ్ నెం. 7-4 అను ఆస్తికి హద్దులు : **తూర్పు** : విక్రయపరచిన వారి స్వంత స్థలము, **పడమర** : ఉడతనేని కృష్ణరావు గారి స్థలము, **దక్షిణము** : నగరపంచాయతి రోడ్డు, **ఉత్తరము** : దోసపాటి శ్రీ గౌరి, కొణిజెర్ల శైలజ గార్ల స్థలములు.

ఇట్లు : **కొండపల్లి విజయకుమార్**
అడ్వకేట్ – నోటరీ, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా.
సెల్ నెం. 9346962044
ప్రాంతము: సత్తుపల్లి
ది.14-06-2025

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**PLOT FOR SALE**

★ కొమరవెల్లి కొండపోచమ్మ గుడి **దగ్గరలో** 150 Sq.yds. ప్లాట్ 6 లక్షలు మాత్రమే. 60 రోజులలో ఫుల్ అమౌంట్ పే చేసిన వారికి 5 గ్రామ్స్ గోల్డ్ & రిజిస్ట్రేషన్ ఫ్రీగా చేయబడును. ఫ్రీ సైట్ కాల్ మీ. 8919302962 / 7702925337.

NT-347052

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.